

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 3 మార్చి 2026 పేజీలు 8


## ఎన్.హెచ్ 167 అనుకుని..

# వివాదాస్పద [సమృద్ధి] వెంచర్..?

- అనుమతులు పరిశీలించాలని డిమాండ్
- జడ్చర్లలో ప్లాట్ల కొనుగోలు దారుల్లో ఆందోళన
- వెంచర్ భూములపై కోర్టు వివాదమంటు పుకార్లు
- సర్వే నెంబర్ 601పై ముదిరిన పంచాయతి
- టౌన్ ప్లానింగ్ అధికారులపై రియల్టర్ల పెత్తనం
- నిభంధనలకు నీళ్లు, అదే అధికారుల తంతు

**జడ్చర్ల సూర్యన్యూస్:** జడ్చర్ల పట్టణ శివారులోని నేష్నల్ హైవే 167ను ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 601 భూ వివాదం కోర్టు మేట్లెక్కింది. దీనిపై పట్టణంలో రకరకాల ఆరోపణలు వినిపిస్తున్నవి. వెంచర్ ఏర్పాటులో సమస్యలు సమృద్ధిగ నిర్వహాకులను ఆటకెక్కిస్తున్నవి. ఇందులోని సమస్యలన్ని పక్కకు పెట్టి, అధికారులు ఇచ్చిన ఫర్మిషన్లు అధికారుల అవినీతి చర్యలను గుర్తు చేస్తున్నవి. నిభంధనల మేరకు అనుమతులు ఇవ్వాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు కూడ చేతి వాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు కూడ లేకపోలేదు. జాతీయ రహదారిని అనుసరించి ఏర్పాటు చేసిన వేంచర్లో రియల్టర్లు ఇష్టానుసారంగ డెవలప్మేంటు పనులు చేపట్టడం కూడ వివాదాస్పదం అయ్యింది. ఇందులో బాగంగానే వివాదాస్పద భూములపై కొందరు రియల్టర్లు ముఠాగ ఏర్పడి అధికారులను మచ్చిక చేసుకునే విదంగ వ్యవహరించి ప్లాట్ల అమ్మకాల్లో ఇష్టారాజ్యం చేస్తున్నారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 601లో 8.17 ఎకరాల భూమి వివాదం పక్కకు పెట్టి కొందరు రియల్టర్లు సమృద్ధి టౌన్‌షీఫ్ ఏర్పాటు చేసి, ప్లాట్ల అమ్మకాలు చేపట్టారు. దీనిపై వస్తున్న అరోపణల గురించి నిర్వహాకులను ఎవరైన ప్రశ్నిస్తే అన్ని తామై చూసుకుంటామని చెప్పటం సర్వత్ర విమర్శల వర్షం కురిపిస్తుంది. ఈ భూమికి సంభందించిన పట్టాదారుల్లో ఏర్పడిన భూ వివాదమే ఇందుకు కారణమని తెలిసింది. ఇదే విశయమై కుటుంబికులు కోర్టు మేట్లేక్కినట్లు పట్టణంలో పుకార్లు శికార్లు చేస్తున్నవి. అయ్యన్పటికి అమ్మకాలు ఆగకపోవడం శోచనీయం. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర కీలకంగ మారింది.

### ఎమ్మెల్యే గారూ.. దృష్టి సారించండి !

ఈ వెంచర్ వ్యవహారంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టి సారించాలని స్థానికులు కోరుకుతున్నారు. ప్రధానంగ భూ కబ్జాలు, వివాదాస్పద విశయాలపై ఎమ్మెల్యే ప్రస్తావిస్తుంటారు. వివాదాస్పద భూముల్లో వెంచర్ ఏర్పాటు వంటి అంశాలపై ఎమ్మెల్యే అనిరుద్రెడ్డి దృష్టి సారించక పోవడం ఏమిటని, దీనిలోని ఆంతర్యం ఏమిటని పలువురు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తుండడం గమన్నార్హం.



జడ్చర్ల పట్టణ శివారులో గంగాపూర్ రోడ్డులో సమృద్ధి వెంచర్

## ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

### : కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల సూర్యన్యూస్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, ఫ్లయింగ్, సెట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర వివరాలను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా సంబంధిత తపాలా కార్యాలయంకు పంపించాలన్నారు. అనంతరం పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్, పరీక్ష కేంద్రం ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరుకున్న టాలీవుడ్ సినీనటుడు విజయ్ దేవరకొండ దంపతులు

### - ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఈ మధ్యన సినీనటి రష్మిక ను వివాహం చేసుకున్న నేపథ్యంలో సోమవారం స్వగ్రామమైన నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తుమ్మన్ పేట గ్రామానికి ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులైన విజయ్ దేవరకొండ, రస్మికకు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్ఛరణతో, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తన వ్యవసాయ పొలంలో ఉన్న ఫామ్ హౌస్ గృహప్రవేశం, తులసి పూజ, సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా టాలీవుడ్ సినీ నటులు వస్తున్నారన్న విషయం తెలిసిన

మిగతా 2లో

## 18 సం.లలోపు బాలికలకు వివాహము చేయడం నేరం

- బాల్యవివాహాల విషయంలో బాధ్యతగా ముందుకెళదాం
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



**అచ్చంపేట. సూర్య టౌన్,న్యూస్:** బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడానికి సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, పిలుపునిచ్చారు. కోనేరు స్వచ్ఛంద సేవా సంస్థ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో, లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథయాత్ర సోమవారం బల్మూర్ మండలం తుమ్మ న్పేట్ గ్రామంలో ప్రారంభమైంది. పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఈ రథయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ "జిల్లాలోఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయి. వీటిని నిర్మూలించడానికి అవగాహన కల్పించడం చాలా అవసరం. స్వచ్ఛంద సంస్థలు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు అభినం దనీయం. వంద రోజుల బాల్యవివాహ విముక్త క్యాంపెయిన్కు అందరూ సహకరించాలి" అని అన్నారు. "బాల్యవివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీస్తాయి. విద్య, ఆరోగ్యం, స్వావలంబనపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఈ రథయాత్ర ద్వారా గ్రామాలు, పట్టణాల్లో

మిగతా 2లో

## వివాదాస్పద (సమృద్ధి) వెంచర్..?

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి పాలమూరు జిల్లాలో జడ్చర్ల పట్టణంలో భూముల ధరలకు భారీగ రెక్కలు రావడం, రెండు హైవేలకు అనుకుని ఉండడం పట్టణంలో గజం ధరకు భారీ డిమాండ్ ఉందని స్థానికులు అంటున్నారు.

***బాడా బాబుల పెత్తనం... ?***

జడ్చర్ల పట్టణ శివారులో గంగాపూర్ రోడ్డును అనుసరించి ఉన్న సమృద్ధి వేంచర్ ఏర్పాటు వెనుక బడాబాబుల హస్తం ఉన్నట్లు తెలిసింది.టౌన్ ప్లానింగ్ అనుమతులతో పాటు డీటీసీపీ ఫర్మిషన్, 'రేరా' అనుమతులు ఉన్నట్లు చెప్పుకుంటున్న రియల్టర్లు ఎక్కడ కూడ వేంచర్ పరిసరాల్లో 'షో' చేయకపోడం విమర్శలకు గురిచేస్తుంది. దీని వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు కూడ పుకార్లు షీకారు చేస్తుంది.దీనిపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలించి, అన్ని రకాల అనుమతులు, కోర్టు కేసుల వివాదం గురించి విచారిస్తే గాని అసుల విశయం బోదపడదు.

## కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి - కనిమెట్టకు లైన్‌మన్ నియమించాలి



**కొత్తకోట సూర్య న్యూస్:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో కరెంటు లైన్‌మన్ లేకపోవడంతో రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు సమస్యలు వచ్చినప్పుడు చెప్పుకునేందుకు ఎవరూ లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ సర్పంచ్ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. గ్రామ ప్రజలపై దయ చూపించి వెంటనే లైన్‌మన్‌ను నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయరాములు, వార్డ్ మెంబర్లు కావాలి రాఘవేందర్, కిట్టు లక్ష్మణ్, మల్లేష్, ముందర రామకృష్ణ, నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లలోపు బాలికలకు వివాహము చేయడం నేరం

(మొదటి పేజీ తరువాయి)



విస్తృతంగా అవగాహన కల్పిస్తాం. తల్లిదండ్రులు, యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వం, సంస్థలు కలిసి కృషి చేస్తే బాల్యవివాహాలను పూర్తిగా అంతం చేయవచ్చు" అని తెలిపారు. కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. "మా సంస్థ ద్వారా జరుగుతున్న ఈప్రచారం బాలలహక్కులను కాపాడుకోవడంలో ముఖ్యమైన అడుగు. రథయాత్రలో పాల్గొన్న ప్రజలు, అధికారుల సహకారంతో జిల్లాలో బాల్యవివాహాల సంఖ్య తగ్గుతుందని ఆశిస్తున్నాం. ప్రతి బాలుడు/బాలిక విద్యను అభ్యసించి, స్వయం సమృద్ధి పొందాలి. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి. కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్ శ్రీనివాస్ యాదవ్. మొబిలైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరుకున్న టాలీవుడ్ సినీనటుడు విజయ్ దేవరకొండ దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

అభిమానులు, కుటుంబ సభ్యులు,భారీ ఎత్తున గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకు ఉంది. ఈ కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ పార్టీల ముఖ్య నాయకులు గ్రామానికి చెందిన దాదాపు 400 మంది హాజరయ్యారు. విజయ్ దేవరకొండ-రష్మిక పెళ్లి సందడి సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున సందడి వాతావరణం నెలకొంది ఆంక్షలు విధిస్తూ ముందస్తు పాసులు అనుమతి ఉన్న వారికి మాత్రమే అనుమతించారు. ప్రైవేట్ సెక్యూరిటీ సైన్యం మండపంలోకి అనుమతి ఇస్తున్నారు. భద్రత ఏర్పాట్లను నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, సిఐ నాగరాజు, బల్మూర్ ఎస్సై రాజేందర్, పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఐటీడీఏ అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్. సురేష్ బాబు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** చెంచుల కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య మరియు ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్. సురేష్ బాబు సోమవారం అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవి ప్రాంతంలోని ఈర్లపెంట మరియు పుల్లయ్యపల్లి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. ఐటీడీఏ మరియు జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించిన చెంచులు నివసించే అన్ని ఆవాసాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో అన్ని వయసుల వారు తప్పకుండా వచ్చి ఉంటారని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనీ ఐటిడిఏ అదనపు డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఆర్. సురేష్ బాబు తెలిపారు. సోమవారం రెండు ఆవాసాల శిబిరంలో 89 మందికి క్షయ వ్యాధి కొరకు స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించి 3 క్షయ వ్యాధి నిర్ధారణ చేసినారు భవిష్య భారత్ మొబైల్ వాహనములో ఎక్స్రే- రే , రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ షుగర్ మరియు బిపి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది సందర్భంగా డాక్టర్ ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా వ్యాధులను సులభంగా తగ్గించవచ్చునని. ముఖ్యంగా గర్భవతులు పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రతిరోజు ఆకుకూరలు తమ ఆహారంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం ద్వారా సురక్షిత మాతృత్వం పొంది తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. ఈ శిబిరంలో ఐటీడీఏ డాక్టర్ కళ్యాణ్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, హెల్త్ పీఎం జన్మన్ డాక్టర్ ప్రవీణ్,ల్యాబ్ టెక్నీషియన్, ఆకాష్ స్టాఫ్ నర్స్ రాణి,ఆరోగ్య కార్యకర్తలు, రాజేష్, పద్మ పాల్గొన్నారు.

## మల్లిఖార్జున్ నాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచు మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్



**చిన్నంబావి సూర్య /మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున నాయుడు కుమార్తె వేదశ్రీ (పాప) కు అనారోగ్యం తో గత కొన్ని రోజుల క్రితం నుంచి స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ కింద వైద్యం చేయించుకొని స్వగ్రామానికి వచ్చిన అనంతరం విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్, సుకుమార్, దర్గయ్య, కార్యకర్తలతో కలిసి మల్లికార్జున నాయుడు కుటుంబాన్ని పరామర్శించి మానవత దృక్పథం తో పాప ఇతరాత్ర ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఇకపై ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మా పరంగా మరియు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అయినా తప్పకుండ చేస్తామని మల్లికార్జున్ నాయుడు కుటుంబానికి హామి ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూసుకుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అనంత నరేష్ గౌడ్, బిట్టు, సుకుమార్, మోహన్ గౌడ్, దర్గయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : టీయూసిఐ డిమాండ్



**ధన్వాడ సూర్య న్యూస్:** ధన్వాడ మండలం వ్యాప్తంగా గ్రామాలలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ ధన్వాడ మండల ఎంపీఓ కి టియుసిఐ నాయకులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం లో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూసిఐ నారాయణ పేట్ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల చేత ఇరవై నాలుగు గంటలు పని చేపిస్తూ వారికి ఇచ్చే కనీస వేతనం (కేవలం తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే ) నెలల తరబడి పెండింగ్లో ఉంచుతున్నది దీనితో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇచ్చే అరకొర వేతనమైన సమయానికి ఇవ్వకపోవడంతో కార్మికులు తమ కనీస జీవన అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నారు. దీనిని గమనంలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు రెగ్యులర్ గా ప్రతినెల వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. దీనితోపాటు కార్మికులను రెగ్యులర్ చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలనీ, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలనీ, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలనీ, ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని ఇలా అనేక రకాల వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్మికులు పి ఉదయ భాను కారోబార్, జయరాం, కుర్మయ్య, ఆంజనేయులు, బాలయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో డీసీఎం మోటార్ సైకిల్ డీ : ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు





**కల్వకుర్తి సూర్య న్యూస్:** డీసీఎం మోటార్ సైకిల్ ఢీకొట్టిన ఘటన సోమవారం కల్వకుర్తి మండల పరిధిలో చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన ఎండి చాంద్ పాషా (70) గ్రామానికి వెళ్లేందుకు కాటన్ మిల్లు మైసమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న రహదారిపై నిలిచి ఉన్నాడు. కల్వకుర్తి నుండి గుండ్లగుంటపల్లి గ్రామానికి వెళ్లేందుకు చారకొండ రాములు అనే వ్యక్తి టీవీఎస్ మోటార్ సైకిల్ పై వెళ్తున్నాడు. మార్గ మధ్యలో చాంద్ పాషా రాములను లిఫ్ట్ అడిగి టీవీఎస్ పై ఇద్దరు వెళ్తున్నారు. గ్రామంలోకి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతుండగా జడ్చర్ల నుండి కల్వకుర్తి వైపు వస్తున్న డీసీఎం లారీ టీవీఎస్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చాంద్ పాషా, చారకొండ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చాంద్ పాషా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య గతంలోనే మరణించగా ముగ్గురు కుమారులు ఉన్నట్లు చెప్పారు. తీవ్ర గాయాలైన చారకొండ రాములును మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ గాంధీ సమక్షంలో మాట్లాడే అవకాశం రావడం గర్వకారణం

### - డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్




**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో పదిరోజులపాటు జరిగిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు సోమవారం ముగిసింది. చివరి రోజు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ పాల్గొని డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో నాకు ప్రసంగించే అవకాశం రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాహుల్ గాంధీ చేసిన సూచనలు, సలహాలను తూచ తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ఈ పది రోజుల శిక్షణలో ఎన్నో అంశాలపై అవగాహన చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం సంజీవ్ ముదిరాజ్ కుటుంబంతో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్ గాంధీ ఎంతో ఆప్యాయంగా పలకరించినట్లు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. రాహుల్ గాంధీని కలిసిన వారిలో సంజీవ్ ముదిరాజ్ భార్య డాక్టర్ ఎ. అనుపమ, అల్లుడు డాక్టర్ శశాంక్, కూతురు వర్ణిక, చెల్లెల్లు మాధవి, పల్లవి తదితరులు ఉన్నారు.

# యువజన సంఘాలు మై భారత్‌లో రిజిస్ట్రేషన్ చేస్కోండి

## - జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్




**కల్వకుర్తి సూర్య న్యూస్.** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ ఆధ్వర్యంలో "యువ మండల వికాస్ అభియాన్" కార్యక్రమం పేరుతో కొత్త యువజన సంఘాలను మై భారత్, జిల్లా యువజన కార్యాలయం లో రిజిస్ట్రేషన్, పాత యువజన సంఘాల సభ్యత్వం, మై భారత్‌లో యువత రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి టౌన్, తిమ్మారాసిపల్లి వార్డులో యువజన సంఘాల రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమం లో జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ మాట్లాడుతూ యువజన సంఘాల అభివృద్ధి, యువతను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భవిష్యత్తులో కేంద్ర ద్వారావొచ్చే కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం దొరుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల యువత తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ కోసంసెల్ 7013570447 సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేల

## - అజ్జకొల్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



**మదనాపురం సూర్యన్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల నిర్వహణ బాధ్యతలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ బాధ్యతలు ఒక రోజు పాటు విద్యార్థులకు అప్పగించారు. ప్రధానోపాధ్యాయుడు నుంచి తరగతి ఉపాధ్యాయుడు వరకు వివిధ పదవుల్లో విద్యార్థులు బాధ్యతలు చేపట్టి తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. హెచ్‌ఎంగా పావని, ఎంఈఓ, రాకేష్, డీఈవో హేమ, మొత్తం 30 మంది ఉపాధ్యాయులు విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమలత, ఉపాధ్యాయులు ఎస్ ఆంజనేయులు, కృష్ణవేణి, పూర్ణిమ, రూప, పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ప్రజాస్వామ్య విలువలకు వన్నెతెచ్చిన - దుద్దిల్ల శ్రీపాదరావు



**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసు కార్యాలయంలో దుదిల్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతిగా శ్రీపాదరావు ప్రజాస్వామ్య పరిరక్షణలో విశేష కృషి చేశారని తెలిపారు. శాసనసభను నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా నడిపిస్తూ అధికార--విపక్షాలకు సమాన అవకాశాలు కల్పించిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. శాసనసభ గౌరవం, నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావిస్తూ, సరళ జీవనం మరియు ఉన్నత విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని ఎస్పీ గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవలో ముందంజలో ఉండాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె శంకర్, పోలీస్ కార్యాలయ ఏవో సతీష్ కుమార్, గద్వాల్ డి.ఎస్పీ. వై. మొగిలయ్య, ఏ.ఆర్. డి.ఎస్పీ. టి నరేందర్ రావు, ఆర్.ఐ లు నరేష్(అడ్మిన్) , వెంకటేష్ ఎమ్.టి.ఓ., అల్లంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - అంగన్వాడీలను సందర్శించిన ఏషియన్ బ్యాంకు డెవలప్మెంట్ టీం



**లింగాల, సూర్యన్యూస్:** జిల్లా సంక్షేమ అధికారిణి రాజేశ్వరి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎసియాన్ డెవలప్ మెంట్ బ్యాంక్ టీమ్ లింగాల మండల పరిధిలోని పద్మన్నపల్లి, బల్మూరు మండలంలోని చెంచుగూడెం అంగన్వాడీ కేంద్రాలను సోమవారం సందర్శించారు. ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ బృందంలోని సీనియర్ న్యూట్రిషన్ ఎక్స్పర్ట్, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిన బైడ్ గైయర్,కేపాసిటి బిల్డింగ్ నిపుణులు మోనిక సోధి, పబ్లిక్ పాలసీ నిపుణులు ఏడిబి పూజా కేమని,న్యూట్రిషన్ ఎక్సపర్ట్ ఏడిబి హంస్త అరోరా,మరియు డైరెక్టరేట్ హైదరాబాద్ నుండి ఈవో కరుణశ్రీ అంగన్వాడి కేంద్రాల పనితీరు, మౌలిక వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల కోసం పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ కార్యక్రమాలపై వివరాలను అడిగితెలుసుకుని అంగన్వాడీలోని పిల్లలను ఆడించి పాడించినారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమలు చేస్తున్న ఈ పథకం లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని అంగన్వాడి టీచర్లుకు దిశా నిర్దేశం చేశారు. బాలింతలకు, కిశోర బాలికలకు, చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ సమయానికి అందుతున్నాయా లేదా పిల్లల పెరుగుదల మరియు ఆరోగ్యం గురించి అంగన్వాడీ టీచర్లను అడిగి వివరాలను సేకరించారు. మెనూ ప్రమాణాలను పాటిస్తూ భోజనం అందించాలని సూచించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణఆరోగ్యం సాధ్యమని చెబుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లి దండ్రులతో మాట్లాడారు. బరువులు, ఎత్తులు తీసి పిల్లల పోషణ స్థితి గురించి తెలిపారు. రెండు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటికలను చేశారు. పోషణ వాటికలలో ఆకుకూరలు వేసి రోజు వారి భోజనములో ఉపయోగించాలని తెలిపారు. లబ్ధిదారులు తీసుకునే ఆహారం, అలావాట్లు పిల్లల పెంపకం గురించి మరియు పిల్లల ఎత్తులు, బరువులు పరిశీలించాక పిల్లలకు ఇంకా ఏమి అవసరమో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ ప్రాంగణంలో పిల్లలు ఆటలు ఆడుకోవడానికి నిచ్చెనలు, జారుడుబాల్లలు, మిల్లెట్స్ సరఫరా చెయాలని లబ్ధిదారులు అడిగారు. పిల్లలకు గృహసందర్శన ద్వారా అవగాహనా కార్యక్రమం ఎక్కువగా చేయాలనీ సంతృప్తిని వ్యక్తం చేసారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకుంటూ వీటి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా చెంచు గూడెం గ్రామములో ఆశ్రమ పాఠశాలను కూడా సందర్శన చేసి బాలికలతో మాట్లాడినారు. వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. కిషోర బాలికలు మంచిగా చదువుకోవాలి, మంచి ఆరోగ్యాన్ని ఎంచుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రంలో బల్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి, సూపర్ వైజర్స్ నిర్మల, గిరిజ, డిసిపిఓ శ్రీశైలం, అంగన్వాడీ టీచర్స్ పోచమ్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 44వ జాతీయ రహదారి పైన అపరిశుభ్రత మురికి నీరుతో దుర్వాసన



**సూర్య ఉండవల్లిన్యూస్:** 44వ జాతీయ రహదారి మీద నిత్యము లక్షలు వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. కానీ రోడ్డుకి ఇరువైపులా దుకాణాలు దాబాలు హోటల్లు రెస్టారెంట్లు వెలిసి రాత్రి పగలు కొనసాగుతున్నాయి. దీంతో వ్యర్థ పదార్థాలు బయటకు పడేసి న వాటిని తొలగించేందుకు. గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించడం లేదనేది ఉంది. జాతీయ రహదారి వర్కర్స్ కూడా తొలగించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా నుండి రోడ్డు వెంబడి ప్లాస్టిక్ కవర్లు పేపర్లు నిండిపోతున్నాయి. రోడ్డు అపరిశుభ్రతపై అధికారులు దృష్టి పెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. హోటల్లు దాబాలలోని వ్యక్తపదార్థాలన్నీ బయటకు పారేయడం వల్ల అపరిశుభ్రత నిల్వ చేరి రోడ్డుకు సమీపంలో మురికి నీరు నిల్వచేరి వెంబడి దుర్వాసన వ్యాపిస్తుంది 44వ జాతీయ రహదారి అధికారులు. నిర్లక్ష్యమూలంగా రోడ్డుకి ఇరువైపులా అనుమతి లేని దుకాణాలు దాబాలు రెస్టారెంట్లు పుట్టగొడుగు లాగా పుట్టుతున్నాయి. రోడ్ల వెంబడి వాహనాలు ఎక్కడబడితే అక్కడ ఆపి నీ లుపుకోవడం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. వాహనాలను రోడ్డు మీదనే ఆపుకొని రాత్రి వేళలో హోటల్లోనే భోజనాలు విశ్రాంతి వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల నిత్యము హైవే వెంబడి ఎక్కడున్నావ్ ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కర్నూలు జిల్లా సమీపంలో టోల్ గేటు దగ్గర విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతి గదులు వాహనాలు ఆపుకోవడానికి సర్వీసింగ్ రోడ్లు లేనందువలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాత్రి వేళలో హోటల్లు దుకాణాలు దాబాలు నిరంతరంతే రచ్చుకొని వ్యాపారాలు సాగుతుంటాయి. నిబంధనలు పాటించకుండా హోటల్లు రెస్టారెంట్లు. డాబాలు నిర్వహించుకోవడానికి పోలీసు శాఖకు నెల నెల మామూలు ఇచ్చుకోవాల్సిందే. ఇస్తేనే ఇవ్వకపోతే ఏదో వంక చూపి ఇబ్బందుల గు రిచేస్తారని సమాచారం ఉంది. రాత్రి వేళ్లలో వ్యాపారం చేస్తున్నందుకు పోలీసులకు ఇవ్వాల్సిందే. దీనికి తోడు 44వ జాతీయ హైవే అథారిటీ అధికారులు కూడా రోడ్డుమీద వ్యాపారం చేసుకునేందుకు దాబాలో హోటల్లు ప్రతినెల హైవే వాళ్లకు కూడా ఇచ్చుకోవాల్సిందే. మందు విందు వంటివి రాత్రి వేళలో 44వ జాతీయ రహదారి వెంబడి నిత్యం కొనసాగుతూనే ఉన్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారి వెంబడి రాత్రి వేళల్లో అక్రమంగా వ్యాపారం జరగకుండా మధ్యము కొనుగోలు దాబాల్లో తెరవకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నదని స్థానికుల ఆరోపిస్తున్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో కొత్తపేటలో త్రాగునీటి పైపులైన్ పనులకు శ్రీకారం

## - సర్పంచ్ మానస రాకేష్ ప్రత్యేక పర్యవేక్షణలో వేగంగా సాగుతున్న పనులు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కొత్తపేట గ్రామంలో ప్రస్తుతం అభివృద్ధి పనుల కదలిక స్పష్టంగా కనిపిస్తోంది. రానున్న వేసవికాలంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకోగా, గ్రామ సర్పంచ్ మానస రాకేష్ వెంటనే చర్యలు ప్రారంభించారు. మంత్రి మార్గదర్శకత్వంతో మంచినీటి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టి, వాటిని వేగవంతంగా అమలు చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, నివాస ప్రాంతాలను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. అవసరమైన చోట్ల కొత్త పైపులైన్‌లు వేయడం, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా లైన్ల అమరిక చేయడం జరుగుతోంది. పనులు కేవలం ప్రారంభ స్థాయిలోనే కాకుండా పద్ధతిగా, దశలవారీగా అమలు అవుతున్నాయి. సాంకేతికనిపుణుల సూచనలతో పనులు కొనసాగుతున్నాయి. సర్పంచ్ మానస రాకేష్ ప్రతిరోజూ పనుల ప్రదేశాలను సందర్శిస్తూ పురోగతిని పరిశీలిస్తున్నారు. కార్మికులతో మాట్లాడి పనుల వేగం, నాణ్యతపై సూచనలు ఇస్తున్నారు. ఎక్కడైనా లోపం ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశిస్తున్నారు. పనులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి కావాలని ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస రాకేష్ మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో గ్రామానికి అవసరమైన నిధులు సమకూరాయి. రానున్న వేసవిలో ఒక్క ఇంటికైనా త్రాగునీటి ఇబ్బంది ఉండకూడదు. ప్రతి కుటుంబానికి సరిపడా మంచినీరు అందించడమే మా ప్రధాన లక్ష్యం. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు అని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు కూడా పనులపై ఆసక్తి కనబరుస్తున్నారు. పైపులైన్ అమరిక పనులు వేగంగా సాగుతుండటంతో త్వరలోనే నీటి సరఫరా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ స్వయంగా పర్యవేక్షణ చేయడం వల్ల పనులు సమయానికి పూర్తవుతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. మొత్తంగా మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ, సర్పంచ్ మానస రాకేష్ కృషితో కొత్తపేట గ్రామం త్రాగునీటి సదుపాయాల విషయంలో ముందడుగు వేస్తోంది. రానున్న వేసవిలో గ్రామ ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించేందుకు చేపట్టిన ఈ పైపులైన్ పనులు అభివృద్ధి దిశగా కీలకంగా నిలుస్తున్నాయి.

## మట్టి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని నార్య నాయక్ తండాలో సోమవారం సర్పంచ్ మూడవత్ శివ నాయక్ మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల ద్వారా మట్టి రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని అట్టినిధుల ద్వారా త్వరలోనే సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిందు పీరియ, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలేరు పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ఈ నెల 1న కల్వకుర్తి పట్టణంలో బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలో తెలకపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఎం మధుప్రియ అండర్ 14 సంవత్సరాలలో బాలికల విభాగంలో 60 మీటర్ల పరుగు పందెములో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. ఈనెల 15న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. నరహరి గారు ఫిజికల్ డైరెక్టర్ ఘా.బాలయ్య గారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ సర్పంచ్ ఆనంద్ గారు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అమృతమ్మ గారు గ్రామ పెద్దలు వీరిని అభినందించారు

## యుపిఎస్ పసుపులలో స్వయం పరిపాలన దినోత్సవం



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని యుపిఎస్ పసుపుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమారి ఎస్. వైష్ణవి, డీఈవో కుమారి ఎం. ఇందు, ఎంఈవో కుమారి హరి చందన. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి, యమ్.అశ్విని ఒకరోజు కార్యక్రమం విధులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహిస్తూ నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన సేవాభావాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించేలా విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.వెంకటయ్య, గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మైనారిటీ యువతులకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**గద్వాల సూర్య న్యూస్:** తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీస్ యువతులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక టైలరింగ్ ఉచితశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి నుషిత మాట్లాడుతూ గద్వాల నందు మైనారిటీస్ యువతులకు (ముస్లింలు, సిక్కులు, జైనులు, పార్శీలు మరియు బుద్ధులు) మూడు నెలలపాటు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ అందించబడుతుంది. వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండి,తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50/- లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2.00/- లక్షలలోపు ఉన్నవారు అర్హులు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్నెం. ఖీ-8లో సమర్పించగలరు. అర్హులైన మైనారిటీ యువతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

# వైభవంగా మామిళ్ళపల్లిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

- పట్టు వస్త్రాలు సమర్పించిన కూచకుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు
- ఆలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ అమరేందర్ దంపతులు
- దాతల సహకారంతో ఆంజనేయస్వామి పున ప్రతిష్ట
- వందలాది భక్తులకు అన్నదానంతో సేవాభావం చాటుకున్న మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి దంపతులు





**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని నాగర్కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అలివేలు మంగ సతీసమేతుల కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీ వరదరాజులు అయ్యగారి సమూహం మంత్రోచ్చారణల నడుమ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా సాగాయి. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవ దంపతుల కళ్యాణాన్ని తిలకించడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందామని వారు తెలిపారు.అలాగే జాయింట్ కలెక్టర్ అమరేందర్ దంపతులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో వారు చర్చించినట్లు తెలిసింది.ఈ మహోత్సవానికి నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు హాజరై స్వామివారి కళ్యాణ వైభోగాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది.కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఉప్పునుంతల మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులకు ప్రసాదం, భోజన వసతులు ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల నుంచి "అన్నదాత సుఖీభవ" అనే ఆశీర్వాదాలు పొందడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతరి రజిత మల్లేష్, తహసిల్దార్ అద్దంకి సునీత, ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి, అచ్చంపేట ఎస్సై ఇందిరా, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి కట్ట సరితా అనంత రెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్ దంపతులు, ఆలయ పాలక మండలి సభ్యులు బుధుగం శ్రీనివాస్ గౌడ్, చలమల్ల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్నోజు ప్రదీప్ ప్రసాదు మాజీ సర్పంచ్ లు దామోదర్, ఇంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆలయం కమిటీ మాజీ చైర్మన్లు గంగుల నరసింహారెడ్డి, రామస్వామి గౌడ్, అర్జున్ రావు, బాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- బాలానగర్ మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా సభావట్ హరిషింగ్ నాయక్
- ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకట్ రాములు గౌడ్
- పార్టీలకు అతీతంగా కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు



**బాలానగర్ సూర్య:** మండల సర్పంచులకు అన్ని విషయాలలో అండగా ఉండి గ్రామాల ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని బాలానగర్ మండల సర్పంచ్ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సభవత్ హరిషింగ్ నాయక్ అన్నారు. బాలానగర్ మండల సర్పంచ్ల సమావేశం మంగళ వారం పెద్దయ్యాపల్లి చౌరస్తాలో జరిగింది పార్టీలకు అతీతంగా సర్పంచుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా నందరాం గ్రామ సర్పంచ్ హరిషింగ్ నాయక్ ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా చిన్నారేవల్లి గ్రామ సర్పంచ్ బత్తుల వెంకట్ రాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా గాయత్రి లక్ష్మయ్య, రాజేందర్ ఠాకూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు నాయక్, గౌరవ అధ్యక్షులుగా రాంజీ నాయక్, జాయింట్ సెక్రటరీలు సమినా జమీర్ పాషా, మని లింబ్య నాయక్, ట్రెజరరి సునీత నరేష్, కార్యవర్గ సభ్యులుగా ధర్మి లస్కర్ నాయక్, బైరమోనీ వసంత, సక్కెర సువర్ణ, పాత్లవత్ కవిత రమేష్ నాయక్, చిల్కమర్రి రాజు తదితరులు ఎన్నిక అయ్యారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజు నాయక్, ప్రకాష్ గౌడ్ ఆషపల్లి లక్ష్మమ్మ బోయ చేన్నమ్మ, వాల్యా నాయక్, పాత్లవత్ మారు, బుర్ర యాదమ్మ, శశివర్ణ, నిలమ్మ లింగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వి.హాసినికు ఘనంగా సన్మానం

- సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి
- హాసిని జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడం గర్వకారణం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వి.బలరాం మాధవి దంపతుల కుమార్తె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన వి. హాసిని జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభ పాటవాలలో భాగంగా దస్తూరి చేతి వ్రాతలో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి పొందడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని విద్యార్థిని వి.హాసినికు శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు గణేష్ ను, విద్యార్థిని తండ్రి వి.బలరాం ను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనబిజ్వారం గ్రామానికి చెందిన విద్యార్థిని హాసిని దస్తూరి చేతి వ్రాతలో జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడం గర్వకారణమని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా హాసిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మా వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికై పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదువుకొని కనిపెంచిన తల్లిదండ్రులు, భోధించిన ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లిపాఠాలు భోధించారు. విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాప కండ్ల కర్రెన్న,గ్రామ పెద్దలు రూముల తిమ్మారెడ్డి,శ్రీను గౌడ్,భీమేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గోపాల్ కృష్ణ, గోవింద్, బి.నారాయణ నాయుడు వార్డు మెంబర్ హరిణ్,రవి,వడ్డే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిర్వహణపైన మున్సిపల్ చైర్మన్ సమీక్ష



**కోస్గి సూర్యన్యూస్:** అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, పనితీరు లపై కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం లో అంగన్వాడి ల సమస్యలు సూపర్వైజర్ సరోజను చైర్మెన్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడిల పనితీరు మరింత మెరుగ్గా ఉండాలని సుచ్చించారు. అంగన్‌వాడిల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,ప్రభుత్వం అవసరమైన మేరకు నూతన భవనాల మంజూరు చేస్తుందని తెలిపారు. అనంతరం. అంగన్వాడీ టీచర్లు చైర్మన్ నాగులపల్లి నరేందర్, కౌన్సిలర్లు ఓం ప్రకాష్ గౌడ్, అంజలయ్య, కమిషనర్ నాగరాజు తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుష్ప లత, సులోచన, ప్రసన్న,రమాదేవి,అనసూయ తదితరులున్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ



**గోపాలపేట సూర్య:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వార్డు సభ్యులకు ఎంపీడీవో ఆయుష్ అంజుమ్ ఆధ్వర్యంలోశిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి మొత్తం 15 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఈ శిక్షణా తరగతులు శనివారం వరకు నిర్వహించబడునని ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓభవాని తదితరులు పాల్గొన్నారు

## ఆదిబసవేశ్వరస్వామి జాతర



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని గురుకుంట, పల్లెగడ్డ శివారిలో గల శ్రీశ్రీశ్రీ ఆదిబసవేశ్వరస్వామి జాతర మహోత్సవం సోమవారం ప్రారంభమైనట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ,తేదీన రథోత్సవం(తేరు) ఉంటుందని, 4వ,తేదీన స్వామివారికి శకటోత్సవం (బండ్లుతిరుగుట), గ్రామ యువత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ (పురుషులకు, మహిళలకు) నిర్వహిస్తామని, రాత్రి జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహిస్తామని,5వ,తేదీ రాత్రి అగ్నిగుండం నిర్వహిస్తామని, ప్రతిరోజు అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని,మండల వ్యాప్తంగా ఉన్న భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెగడ్డ సర్పంచ్ బాలరాజు,జంగయ్య,పూజారులు వీరన్న,అభి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ మమతను ఘనంగా సన్మానించిన పతంజలి యోగ సమితి సభ్యులు



**పాలామూరు సూర్యన్యూస్:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా నూతనంగా ఎన్నికైన జి.మమత శ్రీనివాస్ ను సోమవారం వారి నివాసం దగ్గర పతంజలి యోగసమితి,భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువా లతో ఘనంగా సన్మానించారు. జిల్లా పతంజలి యోగ సమితి అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ పట్టణంలోని మెట్టుగడ్డ, ఎంవీఎస్ డిగ్రీ కాలేజీ, బాలభవన్ ప్రాంతాలలో నిరంతరాయంగా యోగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో ఎంతోమంది యోగా నేర్చుకుంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని వివరించారు. భవిష్యత్తులో పతంజలి యోగ సమితి మరియు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ చేపట్టే సేవా కార్యక్రమాలకు మేయర్ తన పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా భాం ˇత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు కె. వెంకట్రాములు, కోశాధికారి దత్తరావు , సభ్యులు జి.బాల నరసింహులు,యం. వి.నరసింహారావు, సంబు లక్ష్మణ్ శేర్, సురేష్, సాయికుమార్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ఆన్లైన్‌లో మండల తహశీల్దార్,ఎం.పి.డి.ఓ లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కు కలెక్టర్ ఆదేశాలు
- ప్రజావాణిలో దరఖాస్తులు 148 స్వీకరణ





**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరిస్తూ వారు చెప్పిన సమస్యలు సావధానంగా విని సమస్యల పరిష్కారంకు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మండల తహశీల్దార్‌లు, ఎం.పి.డి.ఓలతో సంబంధిత మండల సమస్యలు ఫిర్యాదులు స్వీకరించి వారితోఆన్లైన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్, ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం కు హాజరై ప్రజల సమస్యలు పరిష్కారంకు చొరవ చూపాలని సూచించారు. మిడ్జిల్ మండల తహశీల్దార్ ,ఎం.పి.డి.ఓలతో మాట్లాడి పాఠశాల ఆక్రమణ,పెన్షన్ సంబంధించిన సమస్యలు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వయో వృద్ధులు తమ కుమారుడు నిరాదరణ కు గురైన వారు ఫిర్యాదులపై ఆర్.డి.ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ల్యాండ్ సర్వే,రెవిన్యూ,గృహ నిర్మాణం,వృద్ధాప్య పెన్షన్ లు, మున్సిపాలిటీ, పంచాయతీ, ఇతర శాఖల సంబంధించిన వివిధ సమస్యలపై 148అంది ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదులు అంద చేశారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సి.ఎం.ప్రజావాణి, ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ లో నున్న ఫిర్యాదులు వెంటనే పరిష్కారం చేయా లని సంబంధిత అధికారు లకు సూచించారు జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకులాలు, హాస్టల్‌లు ఫిబ్రవరి మాసంకు సంబంధించి తనిఖీలు పూర్తి చేయాలని ఆయా అధికారులకు సూచించారు.సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డిఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు. నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.పి.,రెవెన్యూ అధనపు కలెక్టర్,అధికారులు. నూతన కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయం లో ఎస్.పి. డి.జానకి, రెవెన్యూ అధనపు కలెక్టర్ హరిప్రియ,ఆర్.డి.ఓ నవీన్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. కృష్ణ, జిల్లా సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంగా అజ్మీరా, బి.సి.సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, మత్స్య శాఖ అధికారిని రాధా రోహిణి,ఎల్.డి.ఎం. చంద్ర శేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు కలిసి మొక్క,పుష్పగుచ్చం లు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు

# ఎంపిఎల్‌డి డిగ్రీ కళాశాల అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరణ



**గద్వాల సూర్య న్యూస్ :** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల నందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ కలందర్ భాష అధ్యక్షతన, స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా 2026-27 విద్యా సంవత్సరమునకు సంబంధించిన అడ్మిషన్ బ్రోచర్ను ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఎంపిఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిఏ /బీకామ్ /దీూజ వంటి సాంప్రదాయ కోర్సులే కాక మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, సైకాలజీ, అప్లైడ్ న్యూట్రిషన్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్, సోషియాలజీ మొదలగు సబ్జెక్టులతో కూడిన గ్రూప్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎం ఏ ఎల్ డి కళాశాలలో ఎన్ ఈ టి / ఎస్ ఈ టి /పి హెచ్ డి అర్హత కలిగిన అధ్యాపక బృందంతో ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందని తెలియజేశారు. కావున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చంద్రమోహన్, వి సురేందర్ రెడ్డి, డాక్టర్ కె సత్యన్న, డాక్టర్ సత్తెమ్మ, ఏ రాధిక మేడం, ఎంహెచ్ నాగభూషణం, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ వెంకటేశ్వరమ్మ,డాక్టర్ హరినాథ్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్‌ను తక్షణమే కూల్చివేయండి

- కలెక్టర్‌కు కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐజ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు మొక్కను అందించి అభినందనలు తెలిపిన అనంతరం, తన వార్డులోని తుపత్రాల గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను వివరించారు. తుపత్రాల అంగన్‌వాడీ కేంద్రం పక్కనే ఉన్న అతి పురాతనమైన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి, సిమెంట్ పెచ్చులు ఊడిపడుతున్నాయని కౌన్సిలర్ తెలిపారు. ఇది ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున, చిన్నారుల ప్రాణాలకు ముప్పు కలగకముందే తక్షణమే దానిని కూల్చివేయాలని కోరారు. అలాగే, స్థానిక యూపీఎస్ పాఠశాల ఆవరణలోనే విద్యార్థుల సౌకర్యార్థం సురక్షితమైన, నీటి వసతి కలిగిన నూతన వంటగదిని నిర్మించాలని విన్నవించారు. ప్రస్తుతం ఉన్న వంటగది దూరంగా ఉండటం, తలుపులు లేకపోవడంతో జంతువుల తాకిడి వల్ల అపరిశుభ్రంగా మారుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్‌పై సమగ్ర విచారణ జరిపి, దానిని తక్షణమే కూల్చివేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి బుడ్డన్న, వెంకన్న గౌడ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు తుపత్రాల వీరేష్ మరియు వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలి

### - మండలవ్యవసాయ అధికారి డి.యామారెడ్డి




**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించినప్పుడే వరిలో అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి డి.యామారెడ్డి తెలిపారు.మండలంలో ఉన్న మల్కాపూర్ ,కోయిలకొండలో ఉన్న రైతు వేదికలలో ఆర్‌పిఎల్ సమావేశం ద్వారా రైతులకు వరిలో సమగ్ర యజమాన్యం, చౌడు భూముల నిర్వాహ ణ గురించి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ పి .అర్చన ,డాక్టర్ కళ్యాణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పండించే పంటల గురించి క్లుప్తంగా శాస్త్రవేత్తలు వివరించడం జరిగిందని తెలియజేశారు.అదేవిధంగా వరిపంటలకు తెగుళ్లు సోకకుండా తగిన సమయంలో మందులతో పిచికారి చేస్తే తెగులు రాకుండా ఉంటాయని తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సర్పంచులు సుజాత ఆనందు, రవి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రామస్వామి, ఏ ఈ ఓ లు వైష్ణవి, ప్రత్యూష ,జగదీష్ ,నరేష్, తేజస్విని, ఆర్తి చంద్రన్, రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో వెంకట్రాములు కు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 4 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెం 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు, పంచాయతీ సిబ్బందిని 2వ పియర్స్ లో గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలి ఆన్లైన్లో పేర్లు నమోదు కాని కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలనీ ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ. 20 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు ఇవ్వాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. 2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో మండల అధ్యక్షులు మహేష్, కార్యదర్శి శంకర్, అర్జున్, పరశురాములు, వెంకటయ్య, సాయమ్మ ,మంజుల, కృష్ణమ్మ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు



**మదనాపురం సూర్యన్యూస్:** మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు 14.03.2026 నుండి జరగబోతున్న పరీక్షలు రాయడానికి పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురి కాకుండా మీ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మన్నెమ్మ , బి.రాములు, జె.రాఘవేంద్ర, బాలరాజు నాయక్, మరియు గ్రామ పెద్దలు బిట్లి యాదగిరి, లక్ష్మణ్ సారు, జహంగీర్, బాలకిష్టన్న, హన్మంతు, రాములు బడుగుల కురుమూర్తి, యువకులు మహేశ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్‌జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ, సాగునీటి శాఖల అధికారులతో కలిసి భూసేకరణ పనుల పురోగతిపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. జిల్లాలో అమలులో ఉన్న ప్రాధాన్య ప్రాజెక్టులు అయిన పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, అలాగే అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, న్యాయబద్ధంగా భూసేకరణ ప్రక్రియ కొనసాగించాలని ఆయన సూచించారు. భూ యజమానులతో సమన్వయం చేసుకుని, వారికి చెల్లించాల్సిన పరిహారం విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన పెండింగ్ కేసులు, వివాదాలు, సర్వే ప్రక్రియలు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో సమన్వయం పెంచుకుని నిర్ణీత గడువులో పనులు ముగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే ప్రత్యేక శిబిరాలు నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత అధికారులు తమ బాధ్యతలను గుర్తుంచుకుని ప్రభుత్వ లక్ష్యాల సాధనలో చురుకుగా పనిచేయాలని, ప్రతి వారమూ పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ రెవెన్యూ, సాగునీటి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాల వంట పాత్రల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

### - జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి



**నాగర్‌కర్నూలు, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించబడుతున్న 28 ప్రభుత్వ బి.సి ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ వసతి గృహాలకు అవసరమైన 28 రకాల వంటపాత్రలు (ఖివఅంఅశ్రీం) మరియు ఇతర సామాగ్రి సరఫరా చేయుటకు, ప్రభుత్వ గుర్తింపు పొందిన మరియు చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆహ్వానించబడుతున్నవి. టెండర్ దరఖాస్తుదారులు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) మొత్తాన్ని జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి నాగర్ కర్నూల్ పేరుమీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమ చేయవలెను. టెండర్ షెడ్యూల్ ఫారములు 04-03-2026 నుండి 09-03-2026 వరకు ప్రతి రోజు ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లా బి.సి అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ వద్ద పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను 10-03-2026 న సాయంత్రం 4.00 గంటలలోగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్‌లో వేయవలెను. గడువు తర్వాత వచ్చిన టెండర్లు పరిగణించబడవు. సమర్పించిన టెండర్లు 13-03-2026 న మధ్యాహ్నం 3.00 గంటలకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ గారి సమక్షంలో తెరవబడునని ఆయన తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నాగర్ కర్నూల్ గారికి పూర్తి అధికారము కలదు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా ఆదేశాల మేరకు టెండర్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు

## తనగల చర్చి పాస్టర్లకు ఘన వీడ్కోలు



**ఐజ సూర్య న్యూస్:** స్థానిక వడ్డేపల్లి మండలం తనగల గ్రామ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్లు రెవరెండ్ పి. సతీష్ మరియు పి. భాగ్యమ్మ దంపతులకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు తనగల సంఘం అభివృద్ధికి, విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదలకు వారుచేసిన నిరుపమానమైన సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ సంఘస్తులు పాస్టర్ దంపతులను శాలువాలతో సత్కరించి, పూలమాలలతో అలంకరించి ఘనంగా సన్మానించారు. చర్చి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పాస్టర్ సతీష్ మరియు భాగ్యమ్మ కేవలం ఆధ్యాత్మిక బోధకులుగానే కాకుండా, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆపద్బాంధవుల్లా అండగా నిలిచారని కొనియాడారు. వారి నిరాడంబరత, ఓర్పు మరియు ప్రార్థనా పూర్వక జీవనం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని, వారు సంఘాన్ని విడిచి వెళ్లడం తీరని లోటు అని ఉద్వేగంగా పేర్కొన్నారు. సన్మాన గ్రహీతలు రెవరెండ్ పి. సతీష్, భాగ్యమ్మ మాట్లాడుతూ.. తనగల గ్రామస్తులు తమపై చూపిన అచంచలమైన ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి సంఘంతో గడిపిన క్షణాలు తమ జీవితంలో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని, ఎక్కడున్నా ఈ సంఘం క్షేమం కోసం ప్రార్థిస్తామని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని పాస్టర్ దంపతులకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో వెండి కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులు






**మక్తల్ సూర్య న్యూస్** అస్మిత ఖే లో ఇండియా రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ లీగ్ పోటీలు, సౌత్ జోన్ ఖేలో ఇండియా సైకిలింగ్ కోఆర్డినేటర్, ఇండియా సైకిలింగ్ కోచ్ లు డాక్టర్ మాక్స్వెల్, ఎం కె. పాషా, శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన, రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి బాలికలు, మహిళలు 58 మంది పాల్గొని, మహిళల 15 కిలోమీటర్ల సైకిలింగ్ పోటీలలో నారీ శక్తిని ప్రదర్శించి పేదింటి సి. బోయ రాధమ్మ నర్వ వెండి పతకం, తండ్రి లేని పేదింటి దళిత బిడ్డ టి. అనూష కాంస్య పథకం, అలాగే 18 సంవత్సరాలలోపు బాలికల 10 కి.మీ పోటీలలో నల్లమల గిరిజన బాలిక నేతావత సంజన నర్వ గురుకుల 4వ స్థానం సాధించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా, ఇండియా సైకిలింగ్ కోచ్ డాక్టర్ మాక్స్వెల్, డాక్టర్ పాషా ద్వారా ప్రశంసా పత్రము, మెడల్ అందుకున్నట్లు కోచ్ బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. అలాగే 16 సంవత్సరాల లోపు 5 కిలోమీటర్ల బాలికల సైకిలింగ్ పోటీలలో 5 నుండి 19వ స్థానం వరకు వరుసగా వి. తేజశ్రీ ,ఎం. హారిక,జి. కావేరి ,జె .శివాని నర్వ గురుకుల కే .త్రివేణి ముడుమల్ కే. సిరి ప్రార్థన ఆత్మకూర్ ఏ. మమత, కే. నందిని, బి .శ్రీ మహాలక్ష్మి, కె. దీక్షిత, కె .అశ్విని శ్రీ గీతం మక్తల్ డి. భవాని, టీ .సౌజన్య, సి.దుర్గా, ఆర్. అశ్విని, కే .అర్చన జడ్.పి.హెచ్.ఎస్ నర్వ కే .శివలక్ష్మి, వి. చందన నేరడగం వి. మేఘన ఘనపూర్ 3 కిలోమీటర్ల కిడ్స్ విభాగంలో కె .వేద విశిష్ట 4వ స్థానం ఆత్మకూర్ అక్షయ 5వ స్థానం శ్రీ గీతం స్కూల్ మక్తల్) బాలికలు ప్రశంసా పత్రాలు పొందినట్లు బి.గోపాలం తెలిపారు. అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో 58 మంది బాలికలు నారాయణపేట జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నందుకు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలమును ఇండియా కోచ్ డాక్టర్ మాక్స్వెల్ పొగుడుతూ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి. శిల్ప, పీడీలు మీనా కుమారి, అవంతి, చంద్రకళ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందిన మహిళలను ,బాలికలను తాన్ సింగ్, బి .గోపాలం, పాఠశాలల పిడీలు డాక్టర్ రజిని, స్వరూప, శ్రీవాణి, అభినందించారు.

## సాయినగర్ కాలనీలో క్షుద్ర పూజలు : భయాందోళనలో కుటుంబం





**అచ్చంపేట, సూర్య టౌన్ న్యూస్:** పట్టణంలోని రెండవ వార్డు సాయినగర్ కాలనీలో సోమవారం ఉదయం చేతబడి కలకలం రేగింది. కాలనీలో నివాసం ఉంటున్న గిరిజనుడు దేవా అనే వ్యక్తి ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించడం స్థానికంగా కాలనీలో భయాందోళనలకు గురిచేసింది. వివరాల్లోకి వెళితే ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరో దుండగులు దేవా ఇంటి వద్ద గేటు ముందు క్షుద్రపూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపించాయి. సోమవారం ఉదయం నిద్రలేచిన దేవా భార్య ఇంటి ముందున్న దృశ్యాన్ని చూసి హతాశురాలయ్యారు. అక్కడ కోడిపేగులు, పాము బొమ్మ, పసుపు-కుంకుమ కలిపిన బియ్యం, నిమ్మకాయలతో కూడిన పూజా సాగ్రిగిని చూసి ఆమె భయంతో కేకలు వేశారు. వారు మాట్లాడుతూ తమ విరోధులు కక్ష గట్టి మా మీద, తమ కుటుంబం మీద చేతబడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమను మానసికంగా కృంగదీయడానికి, నాశనం చేయడానికి ఇటువంటి పనులు చేస్తున్నారని వారు రోదిస్తూ ఇరుగు పొరుగు వారికి వివరించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించామని బాధితులు తెలిపారు.

## ఇన్చార్జి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



**కోడేరు, సూర్యన్యూస్:** కోడేరు మండల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కే.విజయ్ కుమార్ తెలకపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. కోడేరు మండల ఇంచార్జ్ తహసీల్దారుగా ప్రస్తుతము డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఎ .వెంకటేష్ కు ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలు అప్పచెప్పారు. దీంతో ఇన్చార్జి తహసిల్దార్ ఏ. వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు.

## ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ చేయాలి - మంత్రి దృష్టికి స్థానిక నాయకులు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా చేయాలని స్థానిక నాయకులు సోమవారం హైదరాబాదులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు తెలిపారు. గతంలో సంస్థానాదీశీయుల కాలంలో ఆత్మకూరు ప్రసిద్ధి గాంచినదని ,ఇదివరకు ఈ ప్రాంతంలో అమరచింత నియోజకవర్గ కేంద్రంగా ఉండేది ,ఆత్మకూరు తాలూకా కేంద్రంగా కొనసాగినది. ఆత్మకూరు పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం ,న్యాయస్థానం, మొదలగు ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి కావున రెవెన్యూ డివిజన్ చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ తులసిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో రెండు ద్విచక్ర వాహనాలు వేలం పాట

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను మంగళవారం 10 గంటలకు మహబూబ్‌నగర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎల్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, నారాయణ పేట నందు, వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. వేలంలో పాల్గొనదలచిన వారు 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు .వేలంలో వాహనం దక్కించుకున్న వారు అదే రోజు మొత్తం డబ్బు చెల్లించవలసి ఉంటుంది . వాహనాలు దక్కని వారికి డిపాజిట్ సొమ్ము తిరిగి ఇవ్వబడుతుందని ఎక్సైజ్ సి ఐ అనంతయ్య ఒక ప్రకటనలో తెలిపారు

## నూతన ఎంఈఓ ఇన్చార్జిగా (ఎఫ్ఏసి)జిహెచ్ఎం నాగరాజు బాధ్యతలు స్వీకరణ - ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న టీ. నాగరాజు మదనాపురం మండలం ఎంఈఓ ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. గత నెలలో ఎండి ఫారుక్ హుస్సేన్ పదవి విరమణ జరగడంతో వారి స్థానంలో జిహెచ్ఎం నాగరాజు సార్ ను నూతన మదనాపురం మండల విద్యాశాఖ అధికారిగా నియమించడం జరిగింది. ఎంఈఓ (ఎఫ్ ఎసి) ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు సార్‌కు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుపిఎస్ హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు మోహన్ బాబు, సురేష్ రెడ్డి, ఎం రమేష్, ఏ రమేష్, వీరేశం, అలీం,నరహరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి వేసవి కాలం సమీపిస్తున్నా కారణంగా ఫ్యాన్ బహూకరించిన కొత్తకోట బిజెపి నేతలు



**కొత్తకోట సూర్య న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గల శిశు మందిర్ కాలనీ, 8వ వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రంలో వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఫ్యాన్ లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ కొత్తకోట పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్‌ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు బీజేపీ ఇన్‌చార్జ్ గుండు రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ నాయకులు మూల అశోక్, శివరాజు, జాజల బాలస్వామి, మద్దిగట్ల శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. అంగన్వాడి కేంద్ర సిబ్బంది ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల ఇంటికలో నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు



**కొత్తకోట సూర్య న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ 11వ వార్డులో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రీ శ్రీనివాసులు పాల్గొన్నారు. కొమ్ము సుగుణం కు ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ సుధా రామ్మోహన్ రెడ్డి టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను వాసులు, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, 15వ వార్డు ఇంచార్జ్ మాజీ కోఆప్షన్ మెహెక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ అలి, కొమ్ము సుగుణం, శ్యాంసుందర్ గౌడ్, సోషల్ మీడియా కర్ర కార్తీక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌కు ఘన సన్మానం : సర్పంచ్ తగిలి ఆనంద్



**తెలకపల్లి న్యూస్ సూర్య :** తెలకపల్లి మండల కేంద్రంలో సోమవారం తాసిల్దార్ కె. విజయ్ కుమార్‌కు ఆలేరు గ్రామ సర్పంచి తగిలి ఆనంద్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా బదిలీపై నూతనంగా వచ్చిన తాసిల్దార్ కు సర్పంచి గ్రామ సమస్యలను వివరించి పరిష్కారం కోరారు, కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి కదిరె మల్లేష్, వార్డు మెంబర్ సురేష్, యువకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ బిల్డింగ్‌ని పూర్తి చేయాలి
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి కురువ పల్లయ్య వినతిపత్రం



**గద్వాల సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు లేక పాఠకులు చాలా రోజుల నుంచి తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. మహిళ పాఠకులకు టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా గ్రంథాలయంలో మంత్లీ మ్యాగజైన్స్, అప్డేట్ అయినా డీఎస్సీ గ్రూప్స్ మెటీరియల్ లేక పాఠకులకు ఇబ్బంది కరంగా ఉంది. అదేవిధంగా ఫ్యాన్స్ కుర్చీలు కూడా లేవని పాఠకులు వాపోతున్నారు అని తెలిపారు. జిల్లాలో అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా నడుపుతున్నారు వాటిపైన కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో చాలా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, నామ్స్ ప్రకారం సదుపాయాలు లేకుండా పాఠశాలలను నడుపుతున్నారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రంగస్వామి బండారి అభిషేక్, రమేష్ నరేష్ తదితరులు ఉన్నారు.

## చంద్రగ్రహణంతో బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు మూసివేత



**సూర్య ఉండవెల్లిన్యూస్:** అల్లంపూర్ ప్రసిద్ధి చెందిన శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో చంద్రగ్రహణం సందర్భంగా పూజా కార్యక్రమాలు నిలుపుదల చేసినట్లు ఆలయ మూసివేస్తున్నట్లు దేవాలయం కార్య నిర్వహణ అధికారి దీప్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎటువంటి పూజా కార్యక్రమాలు సాగకుండా ఆలయాలు మూసివేస్తున్నట్లు వారు తెలిపారు. వచ్చే భక్తులందరూ చంద్రగ్రహణం రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరగదని వారు తెలిపారు. జోగులాంబ ఆలయంలో పున్నమి రోజు చండీ హోమం నిర్వహిస్తున్నట్లు. ఈ హోమంలో పాల్గొనే భక్తులందరూ తగిన రుసుం పూజా కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. బాల బ్రహ్మేశ్వర ఆలయం గురువారం నాడు యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు : ఏవో కే. రాజశేఖర్



**మల్దకల్ సూర్యన్యూస్:** ప్రకృతివ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి కే. రాజశేఖర్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో సోమవారం ఏవో కే.రాజశేఖర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం సాగు వలన రైతులకి, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశీ పశువులు, ఆవుల ఆధారంగా జీవామృతం, బీజామృతం వంటి పద్ధతులతో రైతులు క్షేత్రస్థాయిలో పంటల సాగు చేయడం ద్వారా క్రిమి సంహారక మందులు, పురుగు మందుల వాడకం తగ్గుతుందని, రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ లో అధిక ధరలు పలుకుతాయని కావున ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. వివిధ రకాల విత్తనాలను వేయడం ద్వారా ఎకరాకు వచ్చే పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం రైతు గణపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కే. కిషోర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## నేడు దేవాలయాలు మూసివేత

**గోపాల్ పేటసూర్య:** మండలంలోని ఆలయాలను మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు చంద్రగ్రహణం కారణంగా దేవాలయాలు మూసివేసినట్లు వివరించారు గోపాలపేట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం శివాలయం మూసుకుని ఉన్నట్లు తెలిపారు మంగళవారం రోజు ఉదయం తెరుస్తారని ఆలయ శుద్ధి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రంగాచార్యులు తెలిపారు

## ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులదే : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైకోర్టు, సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి అర్జీలను కూడా ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 43 వినతులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం – సమస్యల పరిష్కారానికి సరైన వేదిక



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి మరొక సమర్థ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన మొత్తం 12 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, ఐపీఎస్ స్వయంగా స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో తక్షణం సంప్రదించి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజల నమ్మకం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమైనది. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఎక్కడైనా న్యాయం జరగలేదని భావిస్తే జిల్లా స్థాయిలో మమ్మల్ని సంప్రదించాలి" అని పేర్కొన్నారు. భూ వివాదాలు, ఆస్తి సమస్యలు, కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టపరమైన పరిష్కారమే తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చినఫిర్యాదులు ఏమేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వృద్ధురాలికి ఎస్ఐ చేయూత



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన వృద్ధురాలికి ఎస్సై విక్రమ్ చేయూతనందించారు. వికారాబాద్ జిల్లా,చౌడపూర్ మండలం, బంగరంపల్లి గ్రామానికి చెందిన బాలకిష్టమ్మ(70)అనే వృద్ధురాలు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగింది.తన కన్న కొడుకు కూడా మానసిక వికలాంగుడు. దీంతో బాలకిష్టమ్మ పరిస్థితి దీనంగా తయారైంది ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన న్యాయవాది గోపాల్ యాదవ్ సోషల్ మీడియా గ్రూపులో వ్యాప్తి చేయడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న ఎస్సై సోమవారం బంగరంపల్లి చేరుకొని బాలకిష్టమ్మకు నిత్యవసర వస్తువులు,రూ.5వేలను ఆర్థిక సహాయంగా అందించాడు.

## ప్రజావాణికి 21 ఫిర్యాదులు

**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి : ఎస్పీ.డీ. జానకి

**పాలమూరు సూర్య న్యూస్:** హోలీ వేడుకలు సురక్షితంగా,ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్పీ. డి. జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ, ఆనందంగా జరుపుకోవాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో హెచ్చరించారు. వాహనాలపై, రంగులు చల్లు కోవడం ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్ల కూడదన్నారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100,పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం అందించాలని సూచించారు.చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల వద్ద స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పామ్ ఆయిల్ పంటతో అధిక దిగుబడులు : వ్యవసాయ శాస్త్రవేత్తలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఈరోజు ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో చెన్నారెడ్డి గారి ఆయిల్ పామ్ తోట దగ్గర సోమవారం ఉద్యానవన శాఖ,కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు ఫ్రీ యూనిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా కార్పొరేషన్ వారు సంయుక్తంగా ఇదివరకు సాగుచేసిన మరియు ఔత్సాహిక రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది . ఆయిల్ పామ్ సాగు మరియు ప్రాముఖ్యత రైతుకు కలిగే లాభాలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ సబ్సిడీలు మరియు రైతుకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట ఆదాయం మొదలైన విషయాలన్నీ కూడా ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది. ప్రధానంగా కెవికె మదనాపురం నుండి ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి మామిడి,చెరకు, వరి,ఆయిల్ పామ్ పంటల్లో వచ్చేటటువంటి పురుగులు తెగులు వాటి యజమాని పద్ధతుల గురించి తెలియజేశారు. ఉద్యానవన అధికారి సురేష్ ఆయిల్ పామ్ పంటకు ఉండేటువంటి సబ్సిడీ పథకాలు మరియు తోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఫ్రీ యూనిక్ కంపెనీ నుండి కేతిరెడ్డి గారు ఆయిల్ పంప్ పంట కోత కోసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పంట అమ్మకం గిట్టుబాటు ధర మరియు క్షేత్రస్థాయిలో రైతులకు కంపెనీకి మధ్య పనిచేసే అధికారుల సమన్వయం మొదలైన విషయాల గురించి తెలియజేశారు. ప్రస్తుతం ఆయిల్ పంట సాగు చేస్తూ పంటను కంపెనీకి అమ్ముతూ లాభాలు తీసుకుంటున్నాటువంటి రైతులు వారి అనుభవాలను మరియు సమస్యలను మిగతా రైతులతో కూడా పంచుకోవడం జరిగింది. అదేవిధంగా వారు ఈ పంటను సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని మిగతా రైతులకు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు కెవికె మదనాపురం ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి గ మరియు కంపెనీ నుండి కేతిరెడ్డి గారు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఏరియా మేనేజర్ మరియు వారి సిబ్బంది ఉద్యానవన శాఖ నుండి సురేష్ మరియు వారి సిబ్బంది, స్థానిక సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు, రైతులు మాజీ పిఏసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

## వాగ్దానం నుంచి సర్పంచ్ చొరవతో కళాశాలకు కంప్యూటర్ అందజేత



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2024–25 విద్యా సంవత్సరంలో ప్రారంభమైనప్పటికీ, ప్రాథమిక సౌకర్యాల కొరత విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా కంప్యూటర్ సదుపాయం లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రాక్టికల్ జ్ఞానం పొందలేకపోయారు. డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం పెరుగుతున్న తరుణంలో, ఈ లోటు కళాశాల అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా నిలిచింది. పరీక్షల ఫార్మాలిటీలు, ఆన్లైన్ దరఖాస్తులు, ప్రాజెక్ట్ పనులు ఇవి సక్రమంగా నిర్వహించేందుకు సరైన పరికరాలు లేవు.గత నెల 19వ తేదీన జరిగిన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు ఈ సమస్యను గ్రామ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్, ప్రింటర్ కం స్కానర్ అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలంటే కనీస సదుపాయాలు అవసరం అని విజ్ఞప్తి చేశారు.ప్రిన్సిపాల్ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ బెక్కరి రేణుక నాగరాజు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సోమవారం విద్యార్థులు అధ్యాపకుల సమక్షంలో నూతన కంప్యూటర్ ప్రింటర్ కం స్కానర్‌ను కళాశాలకు విరాళంగా అందజేశారు. పరికరాలకు శాస్త్రోక్తంగా పూజ నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేయడం ద్వారా కార్యక్రమాన్ని సాదరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బెక్కరి రేణుక నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కంప్యూటర్ అందించడం మా బాధ్యత. మన గ్రామ విద్యార్థులు సాంకేతిక విద్యలోనూ ముందుండాలి. వారు చదువులో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి అని ఆకాంక్షించారు.కొత్త కంప్యూటర్ అందుబాటులోకి రావడంతో విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగింది. ఇకపై ఆన్లైన్ దరఖాస్తులు, ప్రాజెక్ట్ పనులు, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలు సులభతరం కానున్నాయి. విద్యార్థిని మౌనిక మాట్లాడుతూ మా కళాశాలలో సౌకర్యాలు మెరుగుపడటానికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ గారికి, సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ, లిటిల్ బర్డ్స్ స్కూల్ కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, అధ్యాపకులు నవీన, విజయ్ కుమార్, కురుమయ్య, శివశంకర్, అల్తాఫ్, రవీందర్ రెడ్డి, యాదయ్య, పురుషోత్తం, సౌజన్య, శివలీల, సబర్డినేట్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఒక చిన్న విజ్ఞప్తి ఒక పెద్ద స్పందన చివరకు విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగు చూపిన ఫలితం. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల చొరవ ఉంటే విద్యాసంస్థల అభివృద్ధి సాధ్యమేనని ఈ సంఘటన స్పష్టం చేసిందన్నారు.

## విద్యార్థులు విద్యపై పట్టు సాధించాలి



**పెబ్బేరు సూర్య న్యూస్:** పెబ్బేరు మండలం ఏటిగడ్డ శాఖపూర్ గ్రామంలో ప్రగతి విద్యాలయం పాఠశాలలో సర్పంచ్ నికిత బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు . సర్ సివి రామన్ జయంతి రోజున సైన్స్ డే లో విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టు ఆవిష్కరించడంతో పాఠశాల కరస్పాండెంట్ భీమ్ సాగర్. సర్పంచ్ నికితను పాఠశాలకు ఆహ్వానించి వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సర్పంచ్ నికిత మాట్లాడుతూ తాను వైద్య విద్యార్థినిగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ, రాజకీయాల్లోకి వచ్చి గ్రామ సర్పంచ్ గా ఎన్నికవ్వడం జరిగిందని, చదవంటే తనకు ఎంతో ఇష్టమని, సైన్స్ లో తాను అనేక ప్రయోగాలు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుతం టెక్నాలజీని అందించుకొని, సైన్స్ లో పట్టు సాధించి, ఉన్నత విద్య వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బీంసాగర్, ప్రిన్సిపాల్ రిజ్జోబాబు, హెచ్ఎం బీసన్న, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## దౌదరిపల్లిలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు గుడ్లు బాలామృతం అందించిన కౌన్సలర్ టిఎన్ఆర్ జగదీష్



**గద్వాల సూర్య న్యూస్ :** విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా దౌదరి పల్లి అంగన్వాడీ సెంటర్లో కౌన్సలర్ టి ఎన్ ఆర్ జగదీష్ చిన్నారులకు మరియు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని సూపర్ వైజర్ రేఖని కోరడమైనది. అలాగే మీరు అందించే అహారం క్వాలిటీగా అందరికి సరిపడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గోపాల్, మనోజ్ , బిల్డర్ రామకృష్ణ, కబడ్డీ కృష్ణ, నాగరాజు, రాము , ఎ శ్రీను , హరికృష్ణ, అంగన్వాడీ టీచర్స్ చిట్టెమ్మ , పద్మ ఆశావర్కర్ సారిక మెదలగు వారు ఉన్నారు.

## నేడు సిరసనగండ్ల ఆలయం మూసివేత ఆలయ చైర్మన్ దేరం రామ శర్మ

**చారకొండ, సూర్యన్యూస్:** చంద్రగ్రహణం ఉన్నందున మండలంలోని శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకం, అర్చనలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మళ్లీ బుధవారం ఉదయం 6 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి చేసి సంప్రోక్షణ, అభిషేకం అనంతరం భక్తులకు యధావిధిగా స్వామి వారి దర్శనం ఉంటుందని వారు తెలిపారు.

## ఘనంగా ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్;** పీఎం శ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హనుమంతు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు తెలంగాణ, హర్యానా రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలు కార్యక్రమంలో ప్రదర్శించారు. తెలంగాణ మరియు హర్యానా రాష్ట్రాల ఉమ్మడి సాంస్కృతిక పాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. జాతీయ సమైక్యత పెంపునకు ఉద్దేశించిన కార్యక్రమం ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు మాట్లాడుతూ 2015, అక్టోబర్ 31 న దేశ ప్రధాన మంత్రి వివిధ రాష్ట్రాల సాంస్కృతిక, ఆహార వైవిధ్యాలను గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వం పెంపొందించడానికి ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వసంతపురం రాజు, దామోదర్ బాబు, సమ్రీన్ బేగం, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉర్దూమీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుశ తస్లీంబేగం, ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్ శ్రీమతి ప్రకృతమ్మ, ఆయా రత్నమాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**శ్రీరంగాపూర్ సూర్యన్యూస్:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం పాఠశాలలో సోమవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారివిద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. మంచి బోధనోపకరణాలతో ఆకర్షనీయంగా బోధన నిర్వహించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఒక్కరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుశాంత్ చంద్ర,డీఈఓగా చైత్ర ప్రియ,ఎంఈఓగా శ్రీ గణేష్ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రతిభ కనబరిచిన నూతన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, ఉపాధ్యాయులు భరత్,బీనా కృష్ణ,ప్రభావతి, సేచినా, పుష్పలత, రాధమ్మ, పార్వతి, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్లు పట్టివేత

**మాగనూర్ సూర్యన్యూస్:** నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం మండలంలోని వడ్వాట్ లోని విశ్వాసనీయ సమాచారం మేరకు మారుతి సుజుకి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కర్నె గ్రామానికి చెందిన అండీలా నవీన్ (23) ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను ఆయా గ్రామాలకు సప్లై చేస్తూ పట్టుబడ్డాడు. ఆనంతరం రూ.5 వేలు 370 విలువ గల విద్వాన్ టొబాకో గుట్కాలు,విమల పాన్ మసాలా లను స్వాధీనం చేసుకుని వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు,ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## బహుజన టీచర్స్ ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** బహుజన టీచర్స్ ఫెడరేషన్ డైరీని అడిషనల్ కలెక్టర్ హరిప్రియ సోమవారం ఆవిష్కరించారు. బిటిఎఫ్ నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పిల్లల విద్య బుద్ధులు నేర్పి తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట పెంచాలని సూచించారు. కార్యక్రమంలో బిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పట్నం చెన్నయ్య, కాడం బాలశంకర్, రాష్ట్ర కార్యదర్శులు జే.పవన్ కుమార్, మేడం విజయ్ కుమార్, జిల్లా నాయకులు డి. విజయ్ కుమార్, కాజన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘణంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ గా మోహన్ ,డి.ఇ.ఓ గా సురేందర్, హెచ్‌యంగా పరమేష్‌తోపాటు 40మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించి అలరింపజేశారు. అనంతరం సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు, ఈ సమావేశంలో తమ అనుభవాలను తెలిపారు..విజేతలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ. విష్ణువర్ధన్ రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్, ఇంద్రారావు,నరసింహ గౌడ్, అరుణ కుమారి, డి.కృష్ణయ్య,బీసన్న, నాగమణి,జి.రవి,శాయిగీత, ప్రసన్న కుమారి,మౌనిక, నరసింహ, వాణీశ్రీ, మన్నెమ్మ, కుర్మయ్య, జియో తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకై చెలరేగిన మంటలు... హోటల్ దగ్ధం



**మల్దకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో సోమవారం గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో మంటలు చెలరేగి ఈదన్న హోటల్ పూర్తిగా దగ్ధమైనది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్, ఉప సర్పంచ్ తిమ్మప్ప, పంచాయతి కార్యదర్శి సుభావతి వెళ్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. తక్షణమే పై అధికారులతో మాట్లాడి బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8 వార్డ్ మెంబర్ రంగస్వామి, జగన్నాథం, తిమ్మప్ప, వెంకట రాములు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట నిర్వహిస్తున్న నలుగురు అరెస్ట్ నగదు, వాహనాలు స్వాధీనం

## : మద్దూరు ఎస్సై విజయ్ కుమార్.



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారము కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా పేకాట ఆడుతున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్, మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు 5,400/- నగదు. 52 ప్లేయింగ్ కార్డులు 2 మొబైల్ ఫోన్లు 2 మోటార్ సైకిళ్లు రాంరెడ్డి, జి. పర్వత్ రెడ్డి, జాహ్నొ,శ్రీనివాస్ రెడ్డి లను పట్టుకొని వారి పై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - మున్సిపల్ చైర్‌పర్సన్ పోతులపల్లి అరుణ శ్రీనివాస్




**కొత్తకోట సూర్యన్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతులపల్లి అరుణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలంటే గురువుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గురువులను మించిన దైవం లేరని, విద్యార్థుల భవిష్యత్తుకు సరైన దిశ చూపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థులుకష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనలో ముందుకు సాగాలని సూచించారు. విద్యా శిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్ గౌడ్ గారు మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ శ్రీనివాస్‌ని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

## - చారకొండ ఎస్ఐ వీరబాబు



**చారకొండ,సూర్య న్యూస్ :** నేటి సమాజంలో విద్యార్థు లు అన్ని రంగాలలో ఉండాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. సో వ ు వా ం ం వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుండి మే 15 వరకు 20 రోజులు జరగబోయే వేసవి శిక్షణ శిబిరం పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా చారకొండ ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో పాఠశాలల ముగింపు అనంతరం నేటి సమాజం ఏఐ టెక్నాలజీలో దూసుకెళ్తున్న తరుణంలో విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా విద్యార్థులలో దాగివున్న ఉన్న కలను నైపుణ్యాన్ని సృజనాత్మకతను టెక్నాలజీని వినియోగించుకోవాలి. అంతేకాకుండా వేసవి సెలవులలో పాడుబడ్డ బావుల దగ్గరికి ఈతకు వెళ్లి మరియు ఎండలకు ఆటలాడుతూ అనారోగ్యం పాలు కాకుండా తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతూ సెల్ ఫోను టీవీలు చూస్తూ సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు తమకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని చారకొండ ఎస్సై వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి శ్రీరామ్ బ్రాంచ్ ఇన్చార్జి శ్రీకాంత్ కోఆర్డినేటర్స్ రూప, శైలజ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు గుర్తించి బాధితులకు అప్పగించిన మక్తల్ పోలీసులు



**మక్తల్ సూర్య న్యూస్** పోలీస్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో కృష్ణ మండలం కున్సి గ్రామానికి చెందిన బూదూరోళ్ల ఆర్తి సాగర్ మక్తల్ పట్టణంలోని ఒక జ్యువెలర్స్ షాప్ నుండి వివాహ కార్యక్రమం నిమిత్తం ఒక జత బంగారు కమ్మలు, ఒక బంగారు ముక్కుపుడక ఒక జత వెండి మెట్టెలు కొనుగోలు చేసి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో మక్తల్ పట్టణం నారాయణపేట క్రాస్ రోడ్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆభరణాలు ఉన్న బ్యాగ్ పోగొట్టుకున్నట్లు గుర్తించారు. వెంటనే బాధితులు మక్తల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే మక్తల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, సిబ్బంది సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆభరణాలను గుర్తించి సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని బాధితునికి అప్పగించగా, వారు మక్తల్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ. ప్రజలు విలువైన వస్తువులు తీసుకువెళ్తున్నప్పుడు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## దేవరకద్రలో రోడ్డు విస్తరణలో కూల్చివేతలు - ఇబ్బంది పడుతున్న ఇంటి యజమానులు




**దేవరకద్ర సూర్య న్యూస్** =.దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో అధికారులు ప్రజా ప్రతినిధులు రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఇళ్లకు సంబంధించి డ్రైనేజీ కాల్వ పై ఉన్న కంపౌండ్ వాళ్లను హిటాచి ద్వారా తొలగించడంతో ఇంటి యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు కూడా ముందుకు సాగడం లేదు. వారి ఇష్టం వచ్చినట్లు పనులు చేసుకుంటూ పోతున్నారు. ఓట్లు వేసిన పాపానికి మాకు ఈ గతి పట్టిందని ప్రజలు అంటున్నారు. దేవరకద్రలో మాత్రం అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని వారు ఆడింది ఆట పాడింది పాట అనే విధంగా ఉన్నది అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు అధికారులు ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా రోడ్డు పనులు చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.

## ఫోక్సో కేసు నిందితులకు కఠిన శిక్షలు : ఎస్పీడీ జానకి

**పాలమూరు సూర్యన్యూస్:** మహబూబ్ నగరంలోని ఆరు ఏళ్ల చిన్నారిపై అత్యాచారం, జడ్చర్ల పట్టణంలో ప్రలోభాలతో 14 ఏళ్ల బాలికను తీసుకెళ్లిన ఘటన ఫోక్ షో కేసుల్లో నిందితుల్లో ఒకరికి 20వేల జర్మన, జీవిత ఖైదు, మరొకరికి పదివేల రూపాయల జరిమానా,20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష లను ప్రత్యేక సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తపన్ రాజా రాజేశ్వరి విధించినట్లు ఎస్పీ డీ. జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలపై లైంగిక దాడులు ఆ మనుషుల నేరాలకు పాల్పడ్డ వారిపై కఠినంగా వ్యవహరిస్తామని బాధితులకు న్యాయం జరిగేలా శ్రద్ధ తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసి సాక్షాధారాలతో శిక్ష పడేలా చేసిన మహబూబ్నగర్ సిఐ ఏ జాజుద్దీన్, ఎస్సై రవి ప్రకాష్ ఏఎస్ఐ బాలకృష్ణ కోర్టు లైసెన్ రహీం, కృష్ణ, జడ్చర్ల సిఐ ఎస్సై , ఏఎస్ఐలు వీరస్వామి కమలాకర్, జయప్రసాద్,బాలకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్ లను అభినందించి ప్రశంసించారు.

## ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలి : ఎస్సై కొండ శ్రీహరి

**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ప్రజలు మంగళవారం జరుపుకునే హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై కొండ శ్రీహరి సోమవారం తెలిపారు. ఎవరిని ఇబ్బందులకు గురిచేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా హోలీని నిర్వహించుకోవాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు. ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై లేదా బహిరంగ ప్రదేశాలలో బలవంతంగా రంగులు, నీళ్లు చల్లకూడదని స్పష్టం చేశారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు.

## అనారోగ్యంతో మరణించిన కార్మికుడు యాదగిరికి నివాళులు



**పాలమూరు సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 25 సంవత్సరాలకు పైగా పారిశుద్ధ రంగంలో పనిచేస్తు అనారోగ్యంతో ఉస్మాని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన పి.యాదగిరి చిత్రపటానికి తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం కాంట్రాక్టు కార్మికులు పూలమాలలు వేసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. వైద్య రంగంలో పనిచేసే సిబ్బంది ఆరోగ్య భద్రత, కుటుంబ బాధ్యతలపై పాలకులు చిత్తశుద్ధితో కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అనారోగ్యంతో మరణించిన బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వం మానవతా దృక్పథం వ్యవహరించి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు రంగన్న సీనియర్ నాయకులు బి.చెన్నయ్య, బాలకోటి, గోపాల్ నాయక్, యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి



**మక్తల్ సూర్య న్యూస్** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రి.నెం - హెచ్ -96 టి యు సి ఐ అనుబంధ మక్తల్ కమిటీ ఆధ్వర్యంలో రెండు నెలల పెండింగ్ వేతనాలు నాలుగు నెలల పిఎఫ్ పెండింగ్ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొలిమిరాములు అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ హాజరై ప్రసంగిస్తూ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని జీవో ఉన్నప్పటికిని జీతాలు చెల్లించకుండా అలసత్వం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు స్థానిక మున్సిపల్ కమిషనర్ చట్టాన్ని అమలు చేయకుండా దాటవేత ధోరణి ఏంటని ప్రశ్నించారు. రెండు నెలల జీతాలు పెండింగ్ ఉండడం కారణంగా కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు.వైద్య ఖర్చులు, ఇంటి రెంట్లు, కరెంటు బిల్లులు, పిల్లల పాఠశాల ఫీజులు తదితర విషయాలు అప్పులు చేసుకొని చెల్లించి మరి వడ్డీలు కట్టలేని స్థితి ఏర్పడుతుందన్నారు సకాలంలో వేతనాలు చెల్లిస్తే ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి ఆస్కారం ఉందన్నారు. బట్టలు, చెప్పులు, సబ్బులు, బ్లౌజులు, తదితర సేఫ్టీ పరికరాలు సకాలంలో ఇవ్వటం లేదని విమర్శించారు.మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలలు పిఎఫ్ పెండింగ్ పెట్టడం అనేది నిర్లక్ష్యపు ధోరణినీ తెలియజేస్తుందన్నారు. వెంటనే పిఎఫ్ పెండింగ్ డబ్బును చెల్లించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జి కృష్ణయ్య బండారి బాలు రామలింగం గిరి జాకీర్ టీ మూర్తి బాలకృష్ణ బాబు బండారి రవి నరేందర్ బండారి మల్లేష్ బాలమ్మ పద్మమ్మ వెంకటేష్ ఆకాష్ రాయికోడ్ అంజి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం కోసం వేచి చూసి గుండె పగిలి రాలి పోయిన నిర్వాసితుడు

### - శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల బాధితులను ఆదుకోండి అయ్యా




**పెబ్బేరు సూర్య న్యూస్** శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు జీవో 98 ప్రకారం ఉద్యోగం కోసం పోరాటం చేస్తూ, ప్రభుత్వాలను నిర్లక్ష్యం వల్ల ఇక ఉద్యోగం రాదేమన్న బెంగతో గుండె పగిలి చనిపోయిన సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది . శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో ఇల్లు భూములు కోల్పోయిన వారి కోసం జీవో నెంబర్ 98 ద్వారా ఉద్యోగాలు కల్పించాలని జీవో ప్రకారం పైగేరి కురుమన్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీనికోసం పోరాటంలో భాగంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆరు నెలలు నిరంతరం నిరవధిక రిలే దీక్షలు చేయడమే కాకుండా, రంగాపూర్ నుండి జాతీయ రహదారి దిగ్బంధనంలో పాల్గొనటమే కాకుండా, రాష్ట్ర సచివాలయంలో మంత్రులను ఐఏఎస్ అధికారులను నిరంతరం కలుస్తూ జీవో 98 ప్రకారం ఉద్యోగాల సాధన కోసం తీవ్రంగా శ్రమించాడు. తన వయసు మించిపోతుందని, ఇటు టిఆర్ఎస్ అటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా తమను నిర్లక్ష్యం చేస్తున్నాయని నిరంతరం క్షోభ పడుతూ సోమవారం రోజు తెల్లవారుజామున గుండె పగిలి మరణించాడు. ఈ వార్త తెలిసిన మూడు తాలూకాల నిరుద్యోగ నిర్వాసితులు పెద్ద ఎత్తున గుమ్మడం గ్రామానికి చేరుకొని, కురుమన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

## పాలమూరులో ఆగని చెరువుల కబ్జాలు -- ఇక చట్టపరమైన యుద్ధమే



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్** - 15 రోజుల్లో చర్యలు లేకపోతే హైకోర్టులో పిల్ మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ హెచ్చరిక- మహబూబ్‌నగర్ పాలమూరు జిల్లాలో చెరువులు, కుంటలు, ట్యాంక్ బండ్లు నిరంతరం అక్రమ కబ్జాలకు గురవుతుండడం అత్యంత దురదృష్టకరమని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టర్ కుష్బూ గుప్తాకు వినతి పత్రం అందజేసిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లోని పెద్ద చెరువు,మోడంకుంట, తాటికుంట, మంగలికుంట, ఎర్రకుంట చిక్కుడు వాగు వంటి జలవనరులు రియల్ ఎస్టేట్ దందా దారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఆయన ఆరోపించారు. ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలోనే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, బఫర్ జోన్ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని తెలిపారు. పెద్ద చెరువులో తీవ్రమైన కాలుష్యం నెలకొంది. మురుగు నీరు చేరడం, చెత్త పారవేత, అక్రమ నిర్మాణాల వల్ల 120 ఎకరాల చెరువు అసలు విస్తీర్ణం తగ్గిపోతోందని తెలిపారు. దీనివల్ల భూగర్భ జలాలు పడిపోతున్నాయి, తాగునీటి సమస్యలు పెరుగుతున్నాయి, భవిష్యత్ తరాలకు నీటి భద్రత ప్రమాదంలో పడుతోందని హెచ్చరించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ మరియు ఫిషరీస్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ కబ్జాలు ఆగడం లేదని విమర్శించారు. అధికారులు స్పందించకపోవడం ప్రజా వనరులపై జరుగుతున్న దోపిడీకి మౌన సహకారం అందించినట్టేనని వ్యాఖ్యానించారు. చెరువులపై ఆధారపడి జీవించే ముదిరాజ్ మత్స్యకారులకు భారీ నష్టం జరుగుతోందని తెలిపారు. చేపల ఉత్పత్తి తగ్గిపోవడం, కాలుష్యం పెరగడం వల్ల వందలాది కుటుంబ లు ఆర్థికంగా కుంగిపోయాయని అన్నారు. ఫిషరీస్ శాఖ వెంటనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్లు పేర్కొంటూ, 15 రోజుల్లోగా సంయుక్త సర్వే నిర్వహించి చెరువుల అసలు సరిహద్దులను గుర్తించి, ఎఫ్ టీ ఎల్ మరియు బఫర్ జోన్ ప్రాంతాల్లోని అక్రమాలను తొలగించాలని డిమాండ్ చేశారు. 15 రోజుల్లో స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిల్ దాఖలు చేసి చట్టపరమైన పోరాటం ప్రారంభిస్తామని మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ఘాటుగా హెచ్చరించారు. పాలమూరులో చెరువులను కాపాడటం కోసం అవసరమైతే ప్రజా ఉద్యమాలు, నిరసనలు కూడా చేపడతామని స్పష్టం చేశారు. కలెక్టర్ కలిసినవారిలో తీగల ఆంజనేయులు ముదిరాజ్ ,గోనెల రాములు ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన అందరి జీవన ఆధారమే వ్యవసాయం

### గోదారిత వ్యవసాయంలో ఎద్దుల రాజవర్ధన్ కి ఉత్తమ రైతు పురస్కారం

### తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో ప్రకృతి వ్యవసాయంలో ఎస్.కె.పి ఉత్తమ ఫలితాలు



**సూర్య న్యూస్ కొత్తకోట :** రైతు అనే వ్యక్తి లేకపోతే మానవాళికి ఆహారం దొరకదని డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. రైతుల కృషిని గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా రైతులను ఉద్దేశించి " రైతుకు వందనం అను పాట వండర్ రికార్డు నెలకొల్పిన సందర్భంగా శ్రీ సాయి అఖిల ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా ధర్తీ ఎస్.కె.పి సృష్టికర్త ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో 8మంది రసాయనేతర ప్రకృతి వ్యవసాయ రైతులను గుర్తించి శనివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన అందరి జీవన ఆధారమే వ్యవసాయమని అన్నారు. ప్రస్తుతం చాలా మటుకు అధికమైన రసాయనులు కలిగిన మందులు వాడిన పంటలను మనమంతా ఆహారంగా స్వీకరించి అనారోగ్యానికి గురి అవుతున్నామన్నారు. ప్రస్తుతం తాము గో ఆధారిత వ్యవసాయం ద్వారా మంచి ఆహార ఉత్పత్తి చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. వ్యవసాయం అనేది వ్యాపారం కాదని ఇది మానవ మనుగడతో ముడిపడి ఉందన్నారు. వ్యవసాయ జీవవైవిధ్య పరిరక్షణ కేవలం కర్తవ్యం మాత్రమే కాదని, జీవావరణ వ్యవస్థల మనుగడకు చాలా అవసరమని పేర్కొనారు. రైతుల కృషి వల్ల మన దేశం గొప్ప వ్యవసాయ వారసత్వంగా వర్ధిల్లిందన్నారు. ప్రకృతి వ్యవసాయ రంగాలను ప్రోత్సహించేలా తాము మరికొందరి రైతులకు తరగతులు అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు.

## పండుగలు శాంతియుతంగా జరుపు కోవాలి

### - డీఎస్పీ వెంకటేశ్వర్లు



**పాలమూరు సూర్య న్యూస్:** పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సోమవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని,మతసామరస్యం ముఖ్యమని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని, శివ దంతులు అపోహలు వివాదాలకు తావులేకున్న జరుపుకోవాలని సూచించారు. కలహాలు సృష్టించే వారిపై కఠి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ గార్లు, ముస్లిం, హిందూ మత పెద్దలు,శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖసినీ హీరో విజయకు దేవరకొండ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్





**అచ్చంపేట సూర్య న్యూస్ :** ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటి రస్మిక దంపతులు సోమవారం ఉదయం విజయ్ దేవరకొండ స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం తుమ్మన్ పేట గ్రామానికి చేరుకుని వారి ఫామ్ హౌస్ లో నూతన గృహప్రవేశం చేసి సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన నటుడు విజయ్ దేవరకొండ దంపతులకు గ్రామస్తులు బంధువులు స్నేహితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిసెప్షన్ నిర్వహించారు. దాదాపు పాసులు మంజూరు చేసిన 400 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ రష్మిక మందాన నూతన దంపతులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికను అందజేశారు.

## అయిజ ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో సోమవారం ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను, కండరాలు మరియు కీళ్ల నొప్పుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైద్య బృందం సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నోటీసులు జారీ

### - ప్రభుత్వ భూమి ఆక్రమించిన 52 మందికి నోటీసులు అందజేత



**వీపనగండ్ల సూర్య న్యూస్:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 721లో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. అక్రమంగా ఇళ్లు, దుకాణ సముదాయాలు నిర్మించుకున్నవారితో పాటు ఖాళీ స్థలాలను ఆక్రమించిన మొత్తం 52 మందికి సోమవారం తహసీల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే, గతంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు సర్వే నెంబర్ 721లోని ప్రభుత్వ భూమిలో పశువుల పాకలు, కల్లాల దొడ్లు ఏర్పాటు చేసుకుని వినియోగించేవారు. అనంతరం మండల వ్యవస్థ ఏర్పాటుతో ప్రభుత్వ అవసరాల కోసం రైతులు స్వచ్ఛందంగా ఆ భూమిని ఖాళీ చేశారు. ఆ తరువాత ఈ భూమిలో పోలీస్ స్టేషన్, విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, రైతు వేదిక, మహిళా సమైక్య భవనం, వంటి పలు ప్రభుత్వ భవనాలు నిర్మించబడ్డాయి.అయితే తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం కొంత భూమికి మాత్రమే హద్దులు నిర్ణయించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టగా, మిగిలిన ప్రభుత్వ భూమికి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, మరికొందరు వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకోగా మరికొందరు స్థలాలు ఆక్రమించుకొని హద్దులను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో కొత్త ప్రభుత్వ భవనాల నిర్మాణానికి తగిన స్థలం లేకపోవడంతో రెవెన్యూ అధికారులు చర్యలు ప్రారంభించారు. గత వారం రోజులుగా తహసీల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 721లోని మొత్తం 16 ఎకరాల 20 గుంటల భూమిని సమగ్రంగా సర్వే చేయించి ప్రభుత్వ భూమిని గుర్తించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన 52 మందిని గుర్తించి వారికి నేరుగా నోటీసులు అందజేశారు.ఆక్రమించుకున్న భూమిని స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలను సహించబోమని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ అవసరాలకు భూమిని అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు కొనసాగుతాయని తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు.

## మాకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కొత్తపల్లి గ్రామస్తులు



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను ఆక్రమించాలని చూస్తున్న వారి పైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని లబ్ధిదారులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 36/2 లో మూడు ఎకరాల 22 గుంటల భూమిలో ప్రభుత్వం 1997 సంవత్సరంలో గ్రామంలోని 53 మంది పేదలకు ప్లాట్లను చేసి పంపిణీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో ఇండ్ల నిర్మాణం చేపడుతుంటే ఈ భూమి మాది ఇందులో మీరు ఇండ్లు కట్టుకోవడానికి వీలులేదని గుంటుక సైదిరెడ్డి అనే వ్యక్తి  కోర్టు ద్వారా నోటీసులు పంపించి అడ్డుకుంటున్నాడని లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. 1966 లో గుంటుక సైదిరెడ్డి నుండి ఐదు ఎకరాల పొలాన్ని కొత్తపల్లి గ్రామానికి చెందిన జక్కా బుచ్చయ్య కొనుగోలు చేశాడు. ఇట్టి భూమిలో నుండి 1997 సంవత్సరంలో గ్రామంలోని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీ కోసం మూడు ఎకరాల 22 గుంటల భూమిని జక్క బుచ్చయ్య ప్రభుత్వానికి ఇచ్చాడు. కానీ సైదిరెడ్డి పేరు రికార్డులో తొలగించినందున ఆయనకు సంబంధించిన వారసులు ఆ భూమిని లోలోపల విరసత్ చేసుకొని ఇప్పుడు వచ్చి లబ్ధిదారులను ఇండ్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారు. దీని విషయంలో ఇండ్ల స్థలాల లబ్ధిదారులు మండల తాహసిల్దార్ స్వప్న కు ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా తిరిగి ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు పంపిణీ చేయబడ్డ ఇళ్ల స్థలాలలో, ఇంటి నిర్మాణాలను చేపడుతున్న లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తుంది.కావున మీ వద్దకు వచ్చామని మాకు న్యాయం చేయగలరని కలెక్టర్ కు ఇళ్ల స్థలాల లబ్ధిదారులు, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తిరుపతయ్య, గొడుగు పాండు, రాములు, జక్క ఆంజనేయులు, చాంద్ పాషా, అనంతరాములు, రాఘవేందర్, అలివేలమ్మ, బాలమ్మ, అనసూయ, బుచ్చమ్మ, వెంకటయ్య, రాఘవేందర్, పాండు, నవనీత తదితరులు పాల్గొన్నారు

## పట్టణాభివృద్ధికి సహకరించాలి

### - కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరుతూ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై చైర్మన్ కలెక్టర్ కు విన్నవించారు. అదే విధంగా ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్  మబ్బు రామరాజు, నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, చిన్న, మబ్బు సాయిలు, రావుల కేశవులు, పంబళ్ల కుమార్, బంగారి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు

నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757